**2వ పాఠం** **అక్టోబరు 3-9**

# ఒక ప్రవక్తను పిలుచుట

**సబ్బాతు మధ్యాహ్నము** **అక్టోబరు 3**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : ఆది 15:6; గలతీ 3:6-9; 1రాజులు 18:19-39, యెషయా 53; దాని 2:46-48; మార్కు 1:2-5; మత్తయి 11:1-6.**

**కంఠతవచనం: "అరువదిమంది భార్యలును ఎక్కువమంది ఉప పత్నులును లెక్కకు మించిన కన్యకలును కలరు" (యెషయ 6:8).**

బైబిలు కాలములలో దేవుని ప్రజల యొక్క చరిత్రలో ప్రవక్తలు చాలా ప్రాముఖ్యమైన పాత్రలు పోషించారు. కొన్ని సమయాలలో వారు కేంద్రస్థానమును ఆక్రమించి సమాజము యొక్క జీవితములో చాలా శక్తివంతమైన హోదాలలో మార్గదర్శకత్వమును అందించేవారు.

అయితే ఒక ప్రవక్తగా పిలువబడుటమంటే అది ఎన్నో ఇబ్బందులతో కూడిన పిలుపై యుండెడిది. వారి జీవితాలు తరచుగా ప్రమాదాలలో చిక్కుకొనెడిది. కొన్నిసార్లు వారు చాలా విచారముగా గడపవలసి వచ్చెడిది. వారు ఎన్నో తిరస్కారాలకు గురయ్యేవారు. అనేకసార్లు వారిని ఎక్కువగా అపార్ధము చేసుకొనేవారు, మరియు నిరుత్సాహానికి గురయ్యేవారు.

ప్రవక్తలు బాధ్యతలను నిర్వహించాలని దేవుని పిలుపు వారికి వచ్చినపుడు ఆ పిలుపును అంగీకరించుటకు వారు సిద్ధముగా ఉండేవారు కాదు. వారి నుండి దేవుడిచ్చే వర్తమానాలను స్వీకరించవలసిన వారు వారిని ఆహ్వానించుటకు బదులు వారిని చాలా బలముగా వ్యతిరేకించేవారు. అట్టి పరిస్థితులలో ప్రవక్తలు దేవుని పిలుపును అంగీకరించుటలో కొంత భయము ఇమిడియుండుటలో ఆశ్చర్యములేదు. దేవుని ప్రవక్తలను అనేకసార్లు వారెవరో తెలియనట్లు మనుష్యులు ప్రవర్తించేవారు. కొందరైతే హేళన చేసేవారు. కొందరైతే తీవ్రముగా కొట్టారు. చెరసాలలో బంధించారు. మరికొందరినైతే అడవి జంతువులను రాళ్ళతో కొట్టి తరమినట్లు వేటాడి ప్రాణములను తీయుటకు ప్రయత్నించారు. అనేకమంది ప్రవక్తలు హతసాక్షులయ్యారు.

నేడు ఎంతో బలత్కారము, దౌర్జన్యము, దురాశ, చెడు నడవడి మరియు నానా విధాలైన సాతాను ప్రభావములతో నిండియున్న మన ఈ తరములో ప్రవచన స్వరము తరచుగా తిరస్కరింపబడుతుంది. లేక ఏమీ ఎరుగనట్లు ఊరుకుంటుంది. దేవుని ప్రవక్తల యొక్క స్వరమును లక్ష్య పెట్టమని మనము పిలువబడితిమి. ప్రవక్తలు ద్వారా మనకు అనుగ్రహింపబడిన నిరీక్షణను ఇతరులకు పంచి పెట్టే పని వారుగా ఉండమని మనము ఇపుడు పిలువబడితిమి.

గత వారములో ఏదెనులో సంభవించిన పతనము తరువాత దేవుడు మానవజాతితో తిరిగి సంభాషించాలని, మనతో ఆయన బాంధవ్యమును తిరిగి నెలకొల్పుకోవాలని దేవుడు పనిచేయునట్లు గత వారము పాఠములో నేర్చుకున్నాము. ఈ చరిత్రలో జ్ఞాపకార్ధముగా నిలిచిన కొన్ని సమయములలో దేవుడు ప్రవక్తలను పిలిచి పతనమైన ఈ లోకములో తన వర్తమానాల ద్వారా తన ప్రజలందరిని ఒక పంక్తిగా ఏర్పరచుకునే దేవుని లక్ష్యమును గూర్చి ఈ వారం మనము పరిశీలించబోవుచున్నాము.

– అక్టోబరు 10, సబ్బాతు దినమున ఈ వారమునకు ఏర్పాటు చేయబడిన సబ్బాతు బడి పాఠమును చదువుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **అక్టోబరు 4**

## నిబంధనను గైకొనిన అబ్రహాము

దేవుని కృపకు సమాధానముగా ఆయనకు విధేయత చూపించమని వచ్చిన పిలుపును అంగీకరించుటకు విశ్వాసులైన ఒక జనాంగము ఆదికాండము నుండి ప్రకటన వరకు ఉన్నారు (యిర్మీయా 31:7, 31–34) ఉదాహరణకు బాబెలు నుండి జనులు చెదరగొట్టబడిన అనేక సంవత్సరాల తర్వాత దేవుడు మాత్రమే కాకుండా అన్ని భవిష్యత్తు తరముల వారికి చుట్టు ప్రక్కల నివసించుచున్న వారు విశ్వాస భ్రష్టులుగాను, నీతిపరమైన అవగాహన లేని మనుష్యుల మధ్య జీవించినను దేవుని పిలుపునకు అబ్రాము తన విశ్వాసమును నిరూపించుకున్నాడు. (ఆది 12:1–9).

దేవుడు తన నిబంధన నియమావళిని అబ్రహాముతో సంభాషించి యేసు క్రీస్తు యొక్క బలియాగము ద్వారా మానవజాతికి రక్షణ ఏవిధముగా సిద్ధించునో చూపాడు (ఆది 15:6–17) అబ్రహాము యొక్క విశ్వాసమును పరీక్షించుటకును భవిష్యత్తులో దేవుని కుమారుడు ఏవిధముగా బలియాగము చేయబోవుచున్నాడో తెలియపర్చుటకు అబ్రహాము కుమారుడైన ఇస్సాకును దేవునికి దహన బలిగా అర్పించమని కోరెను (ఆది 22:1–17) విశ్వాసులకు తండ్రియైన అబ్రహాముకు ఎంత వేదనాయుత పరీక్ష అది. దేవుడు ప్రత్యక్షముగా ఇచ్చిన ఆజ్ఞను తిరస్కరించుటకు ఆయనకున్న కారణాల గూర్చి ఆలోచించుడి. అయినా చాలా విశ్వాసముతో అబ్రహాము దేవునికి విధేయత చూపించాడు. ఇస్సాకును బలి ఇవ్వకుండా దేవుడు అబ్రహాము చేతిని ఆపి అతని స్థానములో ఒక పొట్టేలును అనుగ్రహించెను.

భవిష్యత్తులో సంభవింపబోవు శిక్షను గురించి హెచ్చరించుటకు ప్రవక్తలనందరిని దేవుడు పిలువలేదు. అయితే దేవుని ప్రజలు విశ్వాస భ్రష్టులు కాకుండునట్లును పేదలను అవసరతలలో ఉన్న వారిని హింసించకుండునట్లును నిబంధనను మరియు దాని నియమావళికి వ్యతిరేకముగా ప్రవర్తించకుండునట్లును ప్రజల విశ్వాస్యతను పునరుద్దరించుటకును అందరు ప్రవక్తలు పిలువబడిరి.

అన్నిటికన్నా ప్రాముఖ్యమైన విషయమేమిటంటే మెస్సియాలో కనుగొనిన రక్షణ వాగ్దానమును బయలుపరచుటకు ప్రవక్తలు పిలువబడిరి. ఈ ప్రపంచము మీదికి పొంచియున్న సంక్షోభమును గుర్తించి అపొస్తలుల కాలము తరువాత విశ్వాసులను హెచ్చరించుటకును, బైబిలు సంబంధమైన, ఆత్మ సంబంధమైన ప్రవక్తలు పిలువబడిరి. వారిచ్చే హెచ్చరికలలో దాగి ఉన్న శుభవార్త ఏమిటంటే యేసుతో నిబంధన బాంధవ్యములో నిలిచియున్న విశ్వాసులు యేసు యొక్క ప్రజలకు విమోచనము అనుగ్రహింపబడును (ప్రకటన 12:17).

**ఆది 15:6; గలతీ 3:6-9 మరియు హెబ్రీ 11:8 చదువుడి. అబ్రహాము లోపములు కలిగిన సాధారణ మనిషియైనను, దేవుని పరిచర్య చేయుటకు ఆయన జీవితము మరియు స్వభావము ఏవిధముగా సహాయపడినది?**

అబ్రహాము జీవించిన నాటి దినములకు నేటికి అనేక సాదృశ్యములున్నవి. బహు దేవతారాధకులు, విగ్రహారాధికులు అబ్రహాము దినములలో ఇష్టారాజ్యముగా అలజడులను సృష్టించేవారు. అట్లే నేడు కూడా ప్రపంచములో అనేక భావజాలములు ఒకదానితో ఒకటి పోటీ పడుచు క్రైస్తవ మతమును అణగద్రొక్కే గురి పెట్టుకొని ఉన్నారు. ఇప్పుడున్న సంస్కృతికి విరుద్ధముగా వారికున్న బాంధవ్యమును బట్టి విశ్వాసముతో దేవుని పోలికను ప్రతిబింబించాలి మరియు త్రిదూత వర్తమానములను కూడా ప్రకటించవలెను (ప్రకటన 14:6-12).

"అతడు యెహోవాను నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచెను" అని అబ్రహాము గూర్చి లేఖనాలు చెప్పుచున్నవి (ఆది 15:6) ఈ వాక్యము చాలా శక్తిగల సువార్త వాక్యమని ఎట్లు చూడగలవు? దీని నుండి ఎట్టి నిరీక్షణను పొందగలవు?

**సోమవారం** **అక్టోబరు 5**

## ఏలియా యొక్క వర్తమానము

**1రాజులు 18:19-39 చదువుడి. ఈ వృత్తాంతము నుండి ప్రవక్త యొక్క కార్యాలయము ఏవిధముగా పనిచేస్తుందనే విషయములో ఏమి చూడగలము?**

దేవుని వర్తమానికునిగా ఏలియాను పిలిచిన, మాటలాడిన విధానములో ప్రతిబింబిస్తుంది. ఇశ్రాయేలీయుల యొక్క భ్రష్టత్వమును నిలుపుదల చేయుటకు దేవుడు ఏలియాను రాజైన ఆహాబు యొద్దకు పంపి కొన్ని సంవత్సరాల పాటు అనావృష్టిని ఎదుర్కొనబోవుచున్నారని ప్రకటించవలెను. విగ్రహారాధనను మాని తిరిగి దేవునికి విధేయులుగా జీవించమని వారిని దేవునివైపు త్రిప్పుటకు దేవుడు ఈ విపత్తును ఉపయోగించెను. రాజు మరియు ఇశ్రాయేలు దేశము వారు ఎదుర్కొనుచున్న ఆపదను బట్టి ప్రవక్తయైన ఏలియాను నిందిస్తూ అతని ప్రాణము తీయుటకు వెతికిరి.

కర్మేలు పర్వతము మీద బయలు ప్రవక్తలను మరియు అషేరా దేవి ప్రవక్తలను ఏలియా ఎదుర్కొనెను. దేవుని వర్తమానికుడు విగ్రహారాధికులైన ఇశ్రాయేలీయులను, అబద్ధ దేవుళ్ళను పూజించుట మాని, యెహోవా వైపు తిరగమని ఆత్మపూర్ణుడై వారికి విజ్ఞప్తి చేసెను. ఇశ్రాయేలు ప్రజలు తీసుకున్న తీర్మానాలను బట్టి దేశము యావత్తు భ్రష్టత్వములోనికి

నడిపింపబడినదని వారికి తెలుసు. ఇప్పుడు తిరిగి ఏలియా దేవునినే హత్తుకొని ఆయనను ఆరాధించుటకు సిద్ధముగా ఉన్నారు. నిజానికి అసలు ఉనికిలోలేని వారు పూజించుచున్న అబద్ధ దేవుళ్లు లేక దేవతల కన్నా యెహోవా దేవుడే ఉన్నతమైన దేవుడని నిరూపించుకొనెను.

క్రీస్తు యొక్క రెండవ రాకడకు కొంచెము ముందు దేవుడు తన క్రైస్తవ సంఘమునకు ఆజ్ఞాపించి ఏలియా వర్తమానమును మరొకసారి బోధించమని చెప్పెను. వారి విగ్రహముల నుండి దూరముగా పారిపోయి ప్రభువు యొక్క మహా గొప్ప దినమున నిలువబడుటకు సిద్ధముగా ఉండుమని ఆయన ఎన్నిక చేసుకొనిన మార్గముల ద్వారా దేవుడు ఇప్పటికీ మాట్లాడుచున్నాడు. ఆయన వాక్యము మరియు ప్రవచించు కృపావరము వారిని గద్దించి, హెచ్చరించి, సలహాలిస్తూ ప్రోత్సహించును.

నేడు మనకున్న అన్ని అవసరములకన్నా సత్యమైన దైవత్వము మన మధ్యను ఎంతో ఘనముగాను, అత్యవసరముగాను ఉండవలసిన సమయమిది. దీని కొరకు వెదకుట మన ప్రథమ కర్తవ్యమైయున్నది. దేవుని యొక్క దీవెనలను పొందుకొనుటకు చిత్తశుద్ధితో ప్రయాసపడవలెను. దేవుడు మనకు ఆయన దీవెనలు అనుగ్రహించుటకు ఇష్టపడుట లేదని కాదు గాని మనము ఆ దీవెనలను పొందుకొనుటకు సిద్ధముగా లేని కారణమున మనము ప్రాధేయపడవలసి యున్నది. –ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము పుట 121.

**మలాకి 4:5,6 చదువుడి. దేవునిని వెంబడించే గృహములలో ఏలియా వర్తమానము ఏవిధముగా దాని ప్రభావమును చూపించును?**

నిజమైన ఉజ్జీవము హృదయములలోను, గృహములోను ఆరంభమగును. క్రైస్తవ సంఘమునకు కుటుంబము మూలరాయి, ఆ భవన నిర్మాణములో ఒక భాగము. అదొక అనివార్య సామాజిక భాగము. గృహములో ఆరంభమైన ఉజ్జీవము సంఘమునకు పరలోక ప్రేమను వ్యాప్తి చేస్తుంది. అవి సమాజమునకు దేశమునకు తీసుకొని వెళ్ళును. క్రైస్తవ గృహ లక్ష్యమిది. దేవుని ప్రజలను సంఘ పరిచర్యకు ఉజ్జీవము ప్రేరేపణ కల్గించును.

**మన హృదయాలలోను, గృహాలలోను సంఘాలలోను ఏమైన ఉంటే ఎటువంటి విగ్రహాలున్నవి?**

## మంగళవారం అక్టోబరు 6

# సువార్త ప్రవక్తయైన యెషయా

పాత నిబంధన కాలము నాటి ప్రవక్తలలో యెషయా ప్రధానుడు, ప్రవచించే పరిచర్యకు నేరుగా దేవుని యొద్ద నుండి పిలుపును అందుకొనెను (యెషయా 6:1–8) దేవుని యొక్క మహిమ మరియు ప్రభావములకు ఆయనయందు నిమగ్నమైపోవుట వలన యెషయా తన అయోగ్యతను తెలుసుకోగలిగాడు. అతడు అపవిత్రుడు అని గ్రహించెను. అదే క్షణములో ఒక సెరాపు బలిపీఠము నుండి కారుతో తీసిన నిప్పును చేతపట్టుకొని యెషయా యొద్దకు

ఎగిరి వచ్చి అతని నోటికి నిప్పును తగిలించెను. అతని పాపములు శుద్ధి చేయబడెను. అంతట దేవుడు అడిగెను. "అప్పుడు –నేను ఎవని పంపెదను? మా నిమిత్తము ఎవడు పోవునని ప్రభువు సెలవియ్యగా వింటిని. అంతట నేను –చిత్తగించుము నేనున్నాను నన్ను పంపుమనగా" (యెషయా 6:8).

ఇశ్రాయేలీయుల యొక్క చరిత్రలో కీలకమైన దశలో యెషయాకు పిలుపు వచ్చెను. అతనికి వ్యక్తిగత అపజయము ఉన్నను ఇశ్రాయేలీయులకు మరియు వారి నాయకులకు వారి పాపముల విషయమై హెచ్చరికలు జారీ చేయవలసిన పనిని తాను ప్రధానముగా చేయవలసి యున్నది. దేవుని స్వభావమును గూర్చి మానవ జాతి స్వభావమును గూర్చి, రక్షణ ప్రణాళికలో ఉన్న గంభీరమైన వర్తమానమును వివరించి తెల్పుట మరియు యేసు మరణము లోకమునకు ఏమి చేసెనో యెషయా 53లో కనిపిస్తుంది.

**యెషయా 53 చదువుడి. ఆశ్చర్యకరమైన ఈ ప్రవచనము సిలువకు సుమారు 500 సంవత్సరాలకు ముందే శక్తివంతముగా క్రీస్తు మరణమును గూర్చి మనకు ఎందుకు బయలుపర్చబడినది. ప్రవచించు వరమును గూర్చి అది మనకేమి బోధిస్తుంది?**

మెస్సియా యొక్క లక్ష్యములు, ఆయన సేవా పరిచర్యను గూర్చి ముందుగానే ఆయన ప్రవచనములెన్నో ప్రకటించెను. (యెషయా 53:3–5) మరియు క్రీస్తును వధకు తేబడిన గొఱ్ఱెగా ఎందుకు నడిపించెనో వారు వివరించారు. (యెషయా 53:7) ఆయన యొక్క పాప ప్రాయశ్చిత్తార్థ బలియాగము ద్వారా తన ప్రజలను పాపము నుండి ఏవిధముగా రక్షించునో వివరించెను. ప్రత్యామ్నాయ మరణముగా క్రీస్తు పొందిన మరణము అందులో చాలా విపులముగా వివరించబడెను. ఆయన చేసిన ప్రాయశ్చిత్తా బలియాగము మానవజాతి యావత్తుకు చెందునట్లు దాని పునాదియై యున్నట్లు చూపించెను.

"మనమందరము గొఱ్ఱెల వలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషమును అతని మీద మోపెను" (యెషయా 53:6). ఇందులో పాపముయొక్క స్వభావము విశ్వమంతట ఒకేలా ఉన్నట్లు చూపించబడెను. ఈ అధ్యాయము పాత, క్రొత్త నిబంధనలో మిక్కిలి విలువైనది. ఎట్టి అనుమానము లేకుండా ఈ అధ్యాయము రక్షణ ప్రణాళికను ఎంతో స్పష్టముగా వివరించెను.

ఇంత జరిగినప్పటికి యెషయాను ప్రవచించుటకు పిలవటమంత సుళువైన విషయము కాదు. రాబోవు పాప ఫలితాలను గూర్చి నేడు హెచ్చరికలు జారీ చేసినప్పుడు భవిష్యత్తులో జరగబోయే విషయాలు మందుగానే వివరించినప్పుడు అవన్నీ అర్ధరహితమని ఏవిధముగా కొట్టి వేయుదురో పాత నిబంధన కాలములో కూడా ఆవిధముగానే జరిగింది (రోమా 6:23). యెషయా యొక్క ప్రవచించు స్వరం ఆయన సమయమునకును, మన సమయమునకు సరిపడేలా ఉన్నవి. (రోమా 6:23; యెషయా 2:4, యెషయా 5:20) అయితే ఇశ్రాయేలు దేశము న్యాయము జరిగించుటలో తిరుగుబాటు చేయుటవలన యెరూషలేము నాశనము చేయబడినది. అదే రీతిలో క్రీస్తు తిరిగి వచ్చునపుడు భూమి మీదున్న దుర్మార్గపు ప్రజలు నాశనము కూడా భూమి మీదే సంభవించనైయుంది.

**యెషయా 53 చదువుడి. యేసు మన కొరకు ఏమి చేయనైయున్నాడో అన్నీ వ్రాయుడి. క్రీస్తు మరణము మనకు ఏమి చేసినదో దాని నుండి ఏ గొప్ప నిరీక్షణ మనకు కలుగును?**

బుధవారం అక్టోబరు 7

## దానియేలు విశ్వాసియైన దీర్ఘదర్శకుడు

ఎక్కువమంది విశ్వాసులకు దానియేలు 1లోని వృత్తాంతము తెలుసు. దానిలో ఆయన తన చిన్నతనములో నేర్చుకొనిన ఆహార నియమములను పాటించుట కొరకు విశ్వాస్యతకు మాదిరిగా నిలిచెను (దాని 1:8) రాజ భోజనము అతనికి అందించినపుడు ఆయన శాఖాహార భోజనము, రాజు బల్ల మీద వడ్డించిన అన్నపానముల స్థానములో కేవలము స్వచ్ఛమైన నీరు మాత్రమే త్రాగుదునని చెప్పెను. (దాని 1:12-16) ముందు ఏమి సంభవించునో తెలుసుకొనుటకు దానియేలు 6లో వలె ఇది కేవలం ఒక చిన్న పరీక్ష మాత్రమే. అయితే దానియేలు 6లో ఆయన విశ్వాస్యతకు మరణమే శిక్షగా భావించబడెను.

**దానియేలు 2:46-48; దానియేలు 5:13,14 మరియు దానియేలు 6:25,27 చదువుడి. మన చుట్టూ ఉన్న అన్యమత నాయకులకు దానియేలు ఎటువంటి సాక్ష్యము ఇచ్చినట్లు ఈ పై వాక్యములు తెలియజేయుచున్నవి?**

దానియేలు యొక్క దేవుని శక్తిని గూర్చి అన్యమత నాయకులు ఇచ్చిన సాక్ష్యమును చూడుడి. ఈ వృత్తాంతములు ఒక్కొక్కటి అసమానమైనప్పటికి అవన్నియు ప్రాముఖ్యమైన సిద్ధాంతమును బయలుపర్చుచున్న వారికి మన జీవితాల ద్వారా, పరలోకపు దేవునిని గూర్చి ఇతరులు నేర్చుకొనవలెననియు ఆయన "దేవతలకు దేవుడు మరియు రాజులకు ప్రభువునై యున్నాడని తెలుసుకొనవలెను".

దానియేలు యొక్క ప్రవచనములు సారాంశము, తీర్పు, క్రీస్తు యొక్క రెండవ రాకడతో సమస్తము అంతమునకు రావడం వంటి అంశములతో కూడియున్నందున (దేవుని యొక్క అంతిమ విజయము) దానియేలు యొక్క నామమునకు అర్థము. "దేవుడు నా న్యాయాధిపతి" అనునది నిజముగానే సముచితమైనది. నీతికిని దానియేలు వర్తమానములు సందర్భ సహితములై జాగ్రత్తగా అధ్యయనము చేయవలెను. అన్ని సమయాలలో అప్రమత్తముగా ఉండాలని "జీవితములోని చిన్నచిన్న విషయాలలో కూడా దేవుని ఆజ్ఞలను గైకొనుచుండవలెనని దానియేలు ప్రవచనాలు గుర్తు చేస్తుంటాయి".

ఒక ప్రవక్తగా దానియేలు రాజ్యములు ఉనికిలోనికి రావడము మరియు పతనమైపోవుట గూర్చి ముందుగా తెలియజేయుటే గాక, అవి దేవునికి అవిధేయత చూపుట ద్వారా కలిగే పర్యవసానములను గూర్చి ముందుగా ప్రవచించెను. ప్రవచనమునకు సంబంధించిన దర్శనముల ద్వారా దేవుని యొక్క ప్రణాళికను, దేవుని రాజ్యము అంతిమముగా విజయము సాధిస్తుందని దానియేలు బయలుపర్చెను" (దానియేలు 7:13,14).

క్రీస్తుకు 500 సంవత్సరాల పూర్వమే వ్రాసిన దానియేలు 2ను గూర్చి ఆలోచించుడి. నాలుగు ప్రపంచ మహా సామ్రాజ్యముల ఉన్నత స్థితిని గూర్చి రాయడం, తరువాత అవి పతనమైపోవడం గూర్చి, చివరికి మన కాలము వరకు దానియేలు ఎంతో ఖచ్చితముగా చిత్రీకరించెను (మహా విగ్రహము యొక్క పాదములు కాలివ్రేళ్ళు) ఇంతవరకు వివరించిన ఈ రాజ్యములన్నియు నవీన ఐరోపాకు చెందినవే అని ప్రవచనము చాలా గట్టిగా బోధించుచున్నది. "ఇనుమును బురదయు మిళితమైయుండుట తమరికి కనబడెను. అటువలె మనుష్య జాతులు మిళితములై యినుము మట్టితో అతకనట్లు వారు ఒకరితో ఒకరు పొసగక యుందురు" (దానియేలు 2:43). యూరప్‌ను గూర్చి చివరికి నేటి వరకు ఎంత ఆశ్చర్యకరముగా ప్రవచింపబడెనో ఆలోచించుడి. ఐక్యమత్యముగా ఉండుట కొరకు జాత్యంతర వివాహాలు ప్రోత్సహించినను నిలువలేకపోయిరి. ప్రవచనము నెరవేరినది. సోవియట్ యూనియన్ చీలి పోకముందు సమాచార శాఖకు తెలియలేదు. దీనిని బట్టి ప్రవక్తలను నమ్మవచ్చునని దానియేలు మనకు ఇచ్చిన సమాచారమును బట్టి దృవీకరించుకొనవచ్చును.

**ముందుగానే చెప్పినట్లు దానియేలు 2లో 4 సామ్రాజ్యులు అధికారంలోకి రావడం, పతనమైపోవుట సంభవించింది. దేవుని శాశ్వతరాజ్యము రానైయుందని చెప్పు ప్రవచనం మనకు ఏమి చెప్పుచున్నది? (దానియేలు 2:44).**

గురువారం అక్టోబరు 8

## బాప్తిస్మమిచ్చు యోహాను ప్రజలను సిద్ధము చేయుచున్నాడు

**మార్కు 1:2-5 చదువుడి. బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పరిచర్య లక్ష్యమేమిటి?**

యెషయా యొక్క ప్రవచన నెరవేర్పే (యెషయా 40:3) బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క రాకడ అని మార్కు సువార్త మనకు తెలియజేయుచున్నది. యోహాను తన బాల్య దశ నుండి పెరిగి పెద్దవాడు కావడమంతా దేవునికి విశ్వాసముగా ఉండుట వలనే ఈ విధముగా అభివృద్ధి చెందాడు. మానవజాతి మీద తన ఆధిపత్యమును కొనసాగించుకోవాలని ఆశపడుచున్న సాతానుడు అరణ్యములో వినిపించిన స్వరమును బట్టి అతనిలో భయము మొదలైంది. (ఎలెన్ జి వైట్ యుగయుగాల ఆకాంక్ష పుట 224 చూడుడి). యోహాను బోధలను విన్న వారి సంఖ్య అంతకంతకు వృద్ధి చెందుచుండగా, సాతానులో ఆందోళన చెలరేగినది. ఇశ్రాయేలు మీద సాతానుకున్న పట్టు సడలిపోతుంది. యోహాను యొక్క విశ్వాస జీవిత శైలి మరియు మెస్సియా యందున్న తన నమ్మకము బలపడుచున్నది.

**మత్తయి 11:1-6 చదువుడి. యోహాను జైలులో ఉన్నపుడు యేసు యోహాను యొక్క విశ్వాసమును ఏవిధముగా పునరుద్ఘాటించెను?**

యేసును పాపములోనికి పడవేయాలనే సాతాను ప్రయత్నము ఫలించుటలేదు, మరియు అరణ్యములో అతడు ఎదుర్కొనిన అపజయమును బట్టి బహు కోపోద్రేకుడాయెను. సాతానుడు తన కుయుక్తులు మార్చుకొని యేసు యొక్క బంధువైన యోహానును జైలులో

వేయించెను. సాతానుడు యేసును పాపము చేయుటకు ప్రోత్సహించి విఫలమైనను, యోహానును బంధించుట యేసును బాధ పెట్టినది. ఈ విధముగా రక్షకుని యొక్క హృదయమును ఉద్వేగమునకు గురి చేసి యోహానును బంధించుట సాతాను విధానమునకు ఒక ఉదాహరణ. అయితే యోహాను యేసు యొద్ద నుండి ప్రోత్సాహకరమైన మాటలను అందుకున్నాడు. యేసు ఎంతో శక్తిమంతుడైయున్నను యోహాను చాలా భయంకరమైన జైలు జీవితము అనుభవించుట అతనికి అర్థము కాలేదు. అయితే యోహాను మరణము వరకు విశ్వాసమందుండెను.

పురాతన కాలపు ప్రవక్తలవలె మనము కూడా మారుమనస్సు, విశ్వాసమునకు సంబంధించిన వర్తమానాలను ప్రకటించాలి. క్రీస్తు యొక్క సంపూర్ణ నీతిని గూర్చి బోధించాలి. (ప్రకటన 14:6-12) బాప్తిస్మమిచ్చు యోహానుకు చేసినట్లు సాతానుడు అనిశ్చయిత అనే విషయాన్ని ఉపయోగించి మన జీవితాల కొరకు దేవునికున్న ప్రణాళికను అనుమానించే రీతిలో సాతానుడు అవరోధములను మన జీవితములో సృష్టించవచ్చును. మన జీవితములలో దేవుని నడుపుదలను జ్ఞాపకముంచుకొనినచో అధైర్యము చెందనవసరము లేదు. అనగా మన యెడల అన్ని విషయాలు సక్రమముగా పనిచేయని యెడల యోహానుకు జరిగినట్లు మనము విశ్వాసముతో దేవుని చెంతకు చేరగలమా? యోహాను చెరసాలలో బంధింపబడిన తరువాత, ఒక దుర్మార్గులైన స్త్రీ మరియు బలహీనమైన చిత్తముగల ఒక మనుష్యుని వలన యోహాను చంపబడెను. మానవులు మనకు ఏమి చేసినను విశ్వాసముతో దేవుని చెంతకు చేరిన యెడల ఆయనే మనకు సమాధానమిస్తాడు. దేవుని చిత్తము నెరవేర్చుటకు అవసరమైన శక్తిని ఆయనే అనుగ్రహిస్తాడు. (అపొ.కా. 1:8) క్రైస్తవ లోకంలోను మరియు క్రైస్తవ మతము లేని లోకములో మనము విశ్వాసముతో క్రీస్తు కొరకు సాక్షులం.

**యోహాను జైలులో ఉన్నట్లు నీవు కూడా అర్థము కాని పరిస్థితులలో ఎందుకుంటివి? ఇట్టి చెడ్డ విషయాలు సంభవిస్తున్నాయని ఆలోచించే విధంగా ఎపుడైనా జరిగిందా? దేవునియందు నమ్మకమును నీవు ఏవిధంగా కొనసాగింతువు?**

**శుక్రవారం** **అక్టోబరు 9**

## అదనపు అధ్యయనము

**ప్రవచించు పరిచర్యకు పిలువబడెను**

కొన్ని ప్రత్యేకమైన సమయాలలో ప్రత్యేక లక్ష్యములను చేరుట కొరకు దేవుడు ప్రవక్తలను పిలుచును. ఆ సమయమునకు అవసరమైన వర్తమానములతో వారుంటారు. ఈ సందర్భముగా సెవెంతు డే ఎడ్వంటిస్టు సంఘ సభ్యులు ఎలెన్ జి వైట్‌కు ప్రవచించు వరమును కలిగియున్నదని నమ్ముచున్నారు. ఆమె ఒక గురువుగా కానటువంటి ప్రవక్తినిగా పనిచేయుచున్నదని నమ్ముచున్నాము (ఈ విషయములో రాబోవు పాఠాలలో ఎక్కువగా చదువుకొందుము) ఎలెన్ హర్మన్ (వైట్) ఆమె యొక్క మొదటి పిలుపు డిశంబరు 1844లో వచ్చినది. కొన్ని వారముల తరువాత "అందుకతడు రెండు వేల మూడువందల దినముల

మట్టుకేయని నాతో చెప్పెను. అప్పుడు ఆలయ పవిత్రతను గూర్చిన తీర్పు తీర్చబడును. (దానియేలు 8:14) ప్రకారము మిల్లరైట్ ఎడ్వంటిస్టు సభ్యులు యేసు తిరిగి వచ్చుచున్నాడని నమ్మారు.

విలియం మిల్లర్ ఖచ్చితమైన తేదీ నిర్ణయించలేకపోయినను, ఆయన అనుచరులు చివరికి అక్టోబరు 22,1844 రాకడ దినమని నిర్ణయానికి వచ్చారు. అనగా పాప ప్రాయశ్చిత్తార్ధ దినమున క్రీస్తు భూమి మీదికి వస్తాడనే నిర్ణయానికి వచ్చారు. ఆ నమ్మకముతో వేలాది మందిలో అనగా ఉత్తరమెరికా మరియు ప్రపంచములోని ఇతర ప్రాంతములలోను ఊహించజాలనంత నిరీక్షణ పెరిగిపోయింది. వారు త్వరలో వారి రక్షకునితో పరలోకములో ఐక్యమైపోతున్నట్లు భావించిరి. రాకడ సమయము ఆసన్నమవుతున్నకొలది మిల్లర్ కూడా ఉద్రేకముతోను, ఉత్సుకతతోను ఎదురుచూస్తున్నాడు.

అయితే క్రీస్తు తిరిగి రాలేదు. అంతట మిల్లరైట్ విశ్వాసులు చరిత్ర సంఘటనలలోనే అత్యంత బాధాకరమైన అనుభవాన్ని పొందారు. దానిని గొప్ప నిరాశాదినముగా భావించారు.

అటువంటి నేపథ్యములో దేవుడు ఎలెన్ హర్మోన్ (వైట్)కు మొదటి దర్శనమును ఇచ్చెను. వారు పొరపాటున వేసుకున్న లెక్కల ప్రకారము సంభవించని ఆ సంఘటనవలన నిరుత్సాహపడిన వారిని ఆమెను కూడా ప్రోత్సాహిస్తూ దేవుడు విశ్వాసులందరితో ఉన్నాడనే భరోసాఇవ్వబడినది. ఆ దర్శనములో ఒక మార్గము మీద యేసు యొక్క రెండవ రాకడయందు నమ్మకముంచిన ఎడ్వంటిస్టు విశ్వాసులు పరిశుద్ధ పట్టణమునకు ప్రయాణమై వెళ్ళుట ఆమె చూచెను. వారు గనుక వారి దృష్టిని యేసు మీద కేంద్రీకరించి ఉంచినచో ఆయన వారి ముందే ఉండి వున్నందున క్షేమముగా అక్కడికి నడిపింపబడిరి" –ఎలెన్ జి వైట్, ఆత్మీయ వరములు, సంపుటి 2, పుట 31.

ఈ దర్శనము ఒక శుభవార్త. దేవుడు ఒక నూతన ఉద్యమమును ఆరంభించుచున్నాడు. అంతకుముందు నిరుత్సాహము చెంది కలవరములో ఉన్న వారికి ఇది ఊరటను కలిగిస్తుంది. యేసు ఇంకను వారితోనే ఉన్నాడు. ఆయన ఇంకను తిరిగి వస్తున్నాడు. రక్షణ మార్గములో వారిని నడిపిస్తున్నాడు. ఆయన మీద వారి దృష్టిని కేంద్రీకరించి యుంచవలెను. వారికి కలిగిన నిరీక్షణను వదల కుండుటకు అనేక కారణాలున్నాయి.

ఎలెన్ 17 సం"రాల యువతిని ప్రవచించు పరిచర్యకు పిలువబడింది. ఆమె జీవిత యాత్ర సులభం కాదు. ఆరంభ దశలో చాలా కష్టాలు ఎదుర్కొన్నది.

కాలక్రమములో ఆ వరము యదార్ధమైనదని అంగీకరించిన తరువాత భయపడింది. ప్రవక్తిని అంటే సులభంకాదు. అయితే ఆమె దేవుని పిలుపుకు సమర్పించుకుంది.

రాబోయే వారములో ఈ పరిచర్య గూర్చి పాతనిబంధన ప్రవక్తలు ఎదుర్కొన్న సవాళ్ళను గూర్చి తెలుసుకుందాము. ప్రవక్తల అనుభవాలము వైట్ తన జీవితంలో కూడా ఎదుర్కొన్నది. వాటిని వచ్చే శుక్రవారం చదువుకుందాం.

❋✶❋